https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 8
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
సోమవారం / డిసెంబర్ 05 / 2022
https://vijayamdaily.com



# కోయచెలక అభివృద్ధిలో నెంబర్ వన్ చేస్తాం



**ఓట్లేసి గెలిపించిన ప్రజలకు అభివృద్ధి పేరుతో రుణం తీర్చుకుంటా**

**అభివృద్ధి పనులు శంకుస్థాపన సంధర్భంగా స్పష్టం చేసిన మంత్రి పువ్వాడ**

**(రఘునాథపాలెం-విజయం న్యూస్):** ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలం కోయచెలక గ్రామంలో రూ. 58 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో రూ.10 లక్షలతో నిర్మించనున్న అదనపు తరగతి గది నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.కోయచలక గ్రామంలో రూ.48 లక్షలతో నిర్మించిన సిసి రోడ్స్, డ్రైన్(16పనులు) లను ప్రారంభించారు. అనంతరం పాఠశాలలో ఆవరణంలో ఎర్పాటు చేసిన గ్రామ సభలో మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. మునుపెన్నడూ ఇంత అభివృద్ధి జరగలేదని, నిధులు రావడమే కష్టతరంగా మారిన రోజుల నుండి నేడు నిధులు వరదలాగా వెచ్చించి గ్రామాలను అభివృద్ధి చేసుకుంటున్నామని అన్నారు. దాదాపు ఖమ్మం నియోజకవర్గ ముఖ చిత్రం పూర్తిగా మారిపోయిందన్నారు. గడచిన మూడేళ్లలో కేవలం అభివృద్ధి సంక్షేమం మీదనే కోయచలక గ్రామంలోని అభివృద్ధి కోసం రూ. 5.14 కోట్లు, సంక్షేమం కోసం రూ. 9.02 కోట్లు మొత్తం రూ.14 కొట్లు కేవలం కోయచెలక గ్రామానికే మంజూరు చేయడం జరిగిందన్నారు. ఒక్క గ్రామానికే ఇంత అభివృద్ధి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ఏ ప్రభుత్వం కూడా ఖర్చు చేయలేదన్నారు. రఘునాథపాలెం మండలంలోని ప్రతి గ్రామాల్లో సిసి రోడ్స్ వేసుకొగలిగామని, ఆఖరికి డొంక దారులు కూడా రోడ్లుగా వేసుకున్నమని అన్నారు. తెరాస ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించిందని, మనం కూడా గ్రామాలలో ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. మన అభివృద్ధి ఎంతలా ఉందో ముఖ్యమంత్రి కేసీఆర్ గారే స్వయంగా ఇటీవలే ఒక సమావేశంలో వ్యాఖ్యానించడం మనకు గర్వకారమన్నారు. మన అభివృద్ధిని ఇతర జిల్లాలకు ఆదర్శంగా చూపడం మనకు గర్వకారమన్నారు. మన అభివృద్ధిని చూడటానికి ఎల్లుండి (మంగళవారం) నిజామాబాద్ నుండి జిల్లా కలెక్టర్, వివిధ

- మిగతా 2లో

ఆయనో దళిత ఎమ్మెల్యే..వరసగా మూడు సార్లు.. మొత్తం నాలుగు సార్లు గెలిచిన సీనియర్ ఎమ్మెల్యే అతను.. మొదటిగా గెలిచిన నాటి నుంచి నేటి వరకు ఒకే ఇంట్లోనే ఉంటున్నాడు.. ఆయన సీనియార్టీకి అద్భుతమైన ఇండ్లు నిర్మాణం చేసుకునే అవకాశం ఉంది.. కానీ ఆయన నమ్ముకున్న ఇంటికే పరిమితమైయ్యాడు.. ఆ ఇంట్లో నుంచే పరిపాలన సాగిస్తున్నాడు.. ఆయన ఇల్లు అంటే తెలియని నాయకుడెవ్వరు లేరు.. అలాంటి మచ్చ లేని నాయకుడు, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య. ఏనాడు రాజకీయ తగాదాలు లేని వివాహద రహితుడు. ప్రజలను నమ్ముకుని పరిపాలన చేస్తున్న వ్యక్తి.. ప్రజలు సండ్రను అదే స్థాయిలో చూస్తారు.. అంతటి అభిమానం చూపిస్తారు..? ఆయనకు ఓటమి ఉండదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్న తరుణంలో ఆయన నివాసం ఉండే ఇంటిపై కొందరికి కన్ను పడింది.. కచ్చితంగా ఖాళీ చేయించాలని సిద్ధమైయ్యారు.. అందుకు గాను చకచక పనులు జరుగుతున్నాయి.. ఎన్నికలకు మరో ఏడాది సమయం ఉన్న ఈ తరుణంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య నివాసం ఉండే ఇంటిని స్వాధీనం చేసుకునేందుకు అధికారులపై ఒత్తిడి చేస్తున్నట్ల తెలుస్తోంది.. ఆయన ఇంటిని పూర్తిగాఖాళఈ చేయించాలనే కుట్ర జరుగుతుందని పలువురు సండ్ర వర్గీయుల భావిస్తున్నారు.. ఏదేమైనప్పటికి సండ్ర ఇల్లు మారేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. అయితే ఎందుకు సండ్ర వెంకటవీరయ్య ఇంటిపై అధికారులు కన్నేశారు.. ఎందుకు ఆయన ఇంటిని ఖాళీ చేయాల్సి వస్తోంది.. ప్రభుత్వం జీవో ఎందుకు విడుదల చేయలేదు..? వీటన్నింటికి సమాధానమే 'విజయంన్యూస్' ప్రత్యేక కథనం ఈ వార్త..



# ధాన్య సేకరణలో వేగం పెంచాలి

**నేలకొండపల్లి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్**

**ఖమ్మం, డిసెంబర్ 4:** ధాన్య సేకరణలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఆదివారం కలెక్టర్ నేలకొండపల్లి మండలంలో పిఏసీఎస్ ద్వారా ఏర్పాటుచేసిన నాచేపల్లి, ఆచార్యగూడెం ధాన్య కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరి కోతలు చాలా చోట్ల పూర్తయినట్లు, రైతుల నుండి ధాన్య కొనుగోలుకు కొనుగోలు కేంద్రాలలో అన్ని చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 221 కొనుగోలు కేంద్రాలను మంజూరు చేసి ప్రారంభించామన్నారు. ప్రతి కేంద్రంలో గన్ని బ్యాగులు, తేమ పరీక్ష పరికరం, తూర్పారబట్టే యంత్రం, టార్పాలిన్ లు అందుబాటులో ఉంచామన్నారు. రైతులు ఎఫ్ఏక్యూ ప్రకారం తేమశాతం, తాల్ పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కేంద్రాలలో ధాన్యాన్ని

- మిగతా 2లో

# సండ్ర ఇంటి స్థలంపై నీలినీడలు

- ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో 22ఏళ్లుగా నివాసం ఉంటున్న సండ్ర
- పదవిలో ఉండగానే 2017లోనే మరోకరికి కేటాయించిన అధికారులు
- 2020లో రెగ్యూలరేజేషన్ చేస్తూ జీవో
- 2022లో ఇల్లు ఖాళీ చేయాలని నోటీసులు
- నోటీసులు ఇవ్వలేదంటున్న ఎన్ఎస్ పీ అధికారులు
- గతంలోనే ఇతర శాఖకు బదాలాయించిన ప్రభుత్వం..?
- అసలేం జరుగుతోంది..?



**పార్ట్ -2**

**(ఖమ్మంప్రతినిధి -విజయం న్యూస్):** సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఇంటి విషయం ప్రస్తుతం హాట్ టాఫిక్‌గా మారింది.. తెలంగాణ వ్యాప్తంగా సంచలనంగా మారింది.. ఖమ్మంలోని ఎన్ఎస్పీ క్వార్టర్స్ లో గత 22 ఏళ్ల క్రితం ఎమ్మెల్యేగా ఉన్న సండ్ర వెంకటవీరయ్య కేటాయించిన ఇంటిపై ఇన్నేళ్ల తరువాత స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నం జరుగుతోంది... ఇటీవలే తెలంగాణ ప్రభుత్వం రెగ్యూలరేజేషన్ చేసినట్లే చేసి గుంజుకునే ప్రయత్నం చేస్తుందని ప్రచారం జరుగుతున్నప్పటికి అక్కడ రాజకీయ రంగు పులుముకుందనే ప్రచారం జరుగుతోంది..

- మిగతా 2లో

# కోయచెలక అభివృద్ధిలో నెంబర్ వన్ చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)
చైర్మన్‌లు, ఎమ్మెల్యే, మున్సిపల్ అధికారులు రానున్నారని, ఇలాంటి కీర్తి మనకు దక్కడం ప్రభుత్వ సహకారమే అన్నారు. గ్రామాల్లో పేద విద్యార్థులకు నాణ్యమైన,




అన్ని వసతులతో ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించి కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 1.25 లక్షల విద్యార్థులకు ఉచిత వసతి, భోజనంతో ఇంగ్లీష్ మీడియం విద్యను అందిస్తున్న ప్రభుత్వం తెరాస ప్రభుత్వమే అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రం వివి పాలెం వద్ద రూ.50 కోట్లతో అద్భుతంగా కలెక్టరేట్ నిర్మించుకున్నామని దానిని ముఖ్య మంత్రి కేసీఆర్ చేతుల మీదగా లాంఛనంగా ప్రారంభించుకునేందుకు సిద్దంగా ఉందన్నారు. అనంతరం గ్రామంలో నూతనంగా మంజూరైన ఆసరా పెన్షన్ల గుర్తింపు కార్డులు, ధృవ పత్రాలు లబ్దిదారులకు అందజేశారు.గ్రామ సర్పంచ్ మాదంశెట్టి హరి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న, వైస్ ఎంపీపీ గుత్తా రవి, డీఆర్డీఏ పీడీ విద్యా చందన, తహ సిల్దార్ నర్సింహ రావు, మిషన్ భగీరథ ఈఈ వాణి శ్రీ, పీఆర్ఏఈ చిరంజీవి, ఆదిత్య రాజ్, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్, ఉప సర్పంచ్ పూర్ణ చందర్, నాయకులు మందడపు నర్సింహా రావు, మద్దినేని వెంకటరమణ, పిన్ని కోటేశ్వరరావు, లక్ష్మణ నాయక్, వీరు నాయక్, మెల్లచెరువు బీక్షమయ్య, మందడపు సుధాకర్, శ్రీను తదితరులు ఉన్నారు.




# ధాన్య సేకరణలో వేగం పెంచాలి

(మొదటి పేజీ తరువాయి)
పరిశీలించి, తేమ శాతం ఎంత ఉంది తనిఖీ చేశారు. ఏ మిల్లుకు ట్యాగ్ చేసింది, ఆ మిల్లుకు పంపాలని ఆయన తెలిపారు. ఏ రోజు సేకరించింది అదేరోజు రవాణా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. కౌలు రైతుల జాబితా తయారు చేసి, ముందస్తుగా టోకెన్లు ఇవ్వాలని, ధాన్యం డబ్బుల చెల్లింపులో ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన తెలిపారు. కేంద్రాల వద్ద ఉన్న రైతులతో కలెక్టర్ దిగుబడి ఎలా ఉంది, కేంద్రాల్లో ధాన్యం అమ్ముతున్నారా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సమస్యలు లేనట్లు, కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ జరుగుతున్నట్లు కలెక్టర్ కు వారు తెలిపారు.

# సండ్ర ఇంటి స్థలంపై నీలినీడలు

(మొదటి పేజీ తరువాయి)
ఓ ముఖ్యనాయకుడు వ్యక్తిగత రాజకీయ స్వార్థంతో ఆ ఇంటిని ఖాళీ చేయించే ప్రయత్నం జరుగుతుందని పలువురు సండ్ర అభిమానులు, అనుచరులు ప్రచారం చేస్తున్నట్లు తెలుస్తోంది.. అయితే అసలేం జరిగింది..? ఎందుకు ఆయన ఇంటిని ఇప్పుడు గుంజుకునేందుకు ప్రయత్నం జరుగుతోంది.. పూర్తి వివరాలు చూద్దాం .. ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలంలోని పాలేరు నియోజకవర్గం పరిధిలోని కూసుమంచి మండలం రాజుపేట గ్రామానికి చెందిన సండ్ర వెంకటవీరయ్య విద్యార్థి నుంచే రాజకీయ ప్రవేశం చేశారు. ఎస్ఎఫ్ఐ లో ప్రారంభమైన తన రాజకీయ జీవితం ఎమ్మెల్యేగా మార్చింది.. అత్యంత పేద కుటుంబం నుంచి వచ్చిన సండ్ర వెంకటవీరయ్య వరసగా మూడు సార్లు సత్తుపల్లి ఎమ్మెల్యేగా, మొత్తం నాలుగు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించే వరకు ఆయన రాజకీయ జీవితం కొనసాగింది.. సండ్ర వెంకటవీరయ్య పాలేరు నియోజకవర్గం నుంచి 1994లో సీపీఎం పార్టీ అభ్యర్థిగా విజయం సాధించారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో సండ్ర ఓడిపోగా, ఆ తరువాత ఆనాటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాయంలో టీడీపీ పార్టీలో చేరి 1999లో పాలేరు నుంచి పోటీ చేసి ఓటమి చెందారు.అయితే అప్పటికే ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎన్ఎస్పీ క్వార్టర్స్ లో సీ/2 క్వార్టర్స్ ను కేటాయించగా, ఆ ఇంటిని పూర్తి స్థాయిలో సండ్రకు అవకాశం కల్పించారు. అనంతరం 2004లో జరిగిన ఎన్నికల్లో సండ్ర ఓటమి చెందారు. అనంతరం 2009లో పునర్విభజనలో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గం వెళ్లి అక్కడ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వరసగా మూడు సార్లు టీడీపీ పార్టీ నుంచి విజయం సాధించారు. రెండు సార్లు టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికి సండ్ర వెంకటవీరయ్య టీడీపీ పార్టీలోనే ఉండిపోయారు. అప్పటి నుంచి ఆ క్వార్టర్స్ లోనే నివాసం ఉంటున్న సండ్ర మూడవ సారి గెలిచిన అనంతరం ఆయన 2020లో సీఎం కేసీఆర్ సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. దీంతో సండ్రకు మంత్రి పదవి ఆఫర్ వచ్చిందని, కోట్లాది రూపాయలను గిఫ్ట్ గా ఇచ్చారని పుకార్లు షికార్లే సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. అంతలోనే ఖమ్మంలో తను 20ఏళ్లుగా నివాసం ఉంటున్న ఎన్ఎస్పీ క్వార్టర్స్ లోని ఎమ్మెల్యే క్యాంఫ్ కార్యాలయంను, కొంత పక్క ఖాళీల స్థలంను రెగ్యూలరైజ్ చేసేందుకు దరఖాస్తు చేసుకున్న సండ్రకు సీఎం కేసీఆర్ గిఫ్ట్ గా ఇచ్చారనే ప్రచారం జరుగుతోంది. ఆ సమయంలో నేరుగా ప్రభుత్వం జీవో కూడా విడుదల చేసింది.. ఆ సమయంలో విమర్శలు కూడా వచ్చాయి. అయితే రెగ్యూలరైజేషన్ చేసిన భూమి తన స్వంతం అయినట్లేగా.. మరీ ఎందుకు ఆస్థలంపై నోటీసులు జారీ చేశారు..? ఎక్కడో తేడా కొడుతున్నట్లుందే..? ఇంకా చదువుదాం..?



### నోటీసులిచ్చిందేవరు..? ఎందుకు వచ్చింది..?

ఖమ్మం నగరంలోని ఎన్ఎస్పీ క్వార్టర్స్‌లో 1994లో ఎమ్మెల్యేకు కేటాయించిన తాత్కాలిక నివాసం(ఎమ్మెల్యే క్యాంఫ్ కార్యాలయం)ను ఆయన ఓటమి అనంతరం కూడా ఆయనకే కేటాయించారు. 1994 నుంచి 2022 వరకు సండ్ర వెంకటవీరయ్య ఆ ఇంటినే క్యాంఫ్ కార్యాలయంగా కొనసాగిస్తున్నారు. రెండు సార్లు అంటే పదేళ్ల పాటు ఆయన ఎమ్మెల్యేగా లేని సమయంలో కూడా సండ్ర వెంకటవీరయ్యకు ఎన్ఎస్పీ అధికారులు కానీ, రెవెన్యూ అధికారులు కానీ నోటీసులు ఇవ్వలేదు. కనీసం మందలించిన నాథుడే లేరు.. అంతే కాకుండా ఆయన గెలిచిన, ఓడిన ప్రతి సారి కూడా ప్రతిపక్షంలోనే ఉన్నారు. 1994లో సీపీఎం పార్టీ ఎమ్మెల్యేగా, 1999లో 2004 సీపీఎం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. ఆ తరువాత అధికార టీడీపీ పార్టీలో మాజీ ఎమ్మెల్యేగా గెలిచారు. అప్పటి వరకు ఆయన్ను ఎవరు ఖాళీ చేయమని అడగలేదు.. ఆ తరువాత 2009 నుంచి 2018 ఎన్నికల వరకు టీడీపీ పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆ సమయంలో కూడా వాళ్ల పార్టీ అధికారంలో లేదు. ఆయన 2020లో అధికార పార్టీలో చేరారు. కానీ ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కూడా ఆయనకు నోటీసులు ఇవ్వలేదు. కనీసం ఖాళీ చేయమని అడగలేదు. కానీ ఇప్పుడే ఎందుకు ఖాళీ చేయమని అడుగుతున్నారు..? కాదుకాదు.. హెచ్చరిస్తున్నారు.? నోటీసులు ఎందుకు వచ్చాయి.. ఎందుకు ఖాళీ చేస్తున్నారు..? అయితే నోటీసుల విషయంలో ఎన్ఎస్పీ అధికారులను వివరణ కోరగా మా శాఖ నుంచి నోటీసులు పంపించలేదని చెబుతున్నారు. అయితే రెవెన్యూ శాఖ నుంచి నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. అయితే నోటీసులు వచ్చాయా..? లేదా..? తరువాత సంగతి..? సీఎం కేసీఆర్ ఇచ్చిన రెగ్యూలరైజేషన్ ఎటుబోయింది.. అప్పటికప్పుడు జీవో జారీ చేశారని పెద్ద ఎత్తున్న ప్రచారం జరిగింది. జీవో కాఫీ బయటకు వచ్చింది.. కానీ రెగ్యూలరైజేషన్ అయినట్లా..? కానట్లా..?

### నోటీసులు వెనక అసలు రహస్యమేంటి..?

సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు కేటాయించిన భూమి ఎన్ఎస్పీ శాఖకు సంబంధించినది. అయితే ఆ శాఖ నుంచి బదిలీ కావాలంటే కచ్చితంగా కేంద్ర ప్రభుత్వ అనుమతి తప్పనసరి. కనీసం కేంద్రజలవనరుల శాఖకు ప్రభుత్వం లేఖను రాసి అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. భూమిని ఉపయోగించుకోవడానికే తప్ప భూ హక్కును బదిలీ చేసే హక్కు రాష్ట్రానికి లేదని తెలుస్తోంది. అలా చేయని యేడల ఆ శాఖకు సంబంధించిన భూమిపై రాష్ట్ర ప్రభుత్వానికి భూ హక్కు బదిలీ చేసే హక్కు లేదని తెలుస్తోంది. అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రెగ్యూలరైజేషన్ చెల్లలేదని తెలుస్తోంది.. ప్రభుత్వం ఇచ్చిన జీవో కూడా రద్దు అయినట్లుగా సమాచారం. అయితే ఇది మాత్రం గోప్యంగానే ఉంచినట్లు ప్రచారం జరుగుతోంది. ఇదిలా ఉంటే ఇందులో మరో కోణం దాగి ఉన్న సంగతి ఇటీవలే తెలిసింది.. తెలంగాణ ప్రభుత్వం మరో శాఖకు కేటాయించిన భూమిని సండ్ర వెంకటవీరయ్యకు గజానికి రూ.1 చొప్పున విక్రయాలు చేసినట్లు తెలుస్తోంది.. ఇది వేరే ప్రభుత్వం చేసింది కాదు.. తెలంగాణ ప్రభుత్వమే ఆ ఇంటిని, స్థలాన్ని మరో శాఖకు బదలాయించి, ఇప్పుటు సండ్ర వెంకటవీరయ్య విక్రయాలు చేసినట్లు సమాచారం. ఇది ప్రభుత్వం తెలిసి చేసిన పెద్ద తప్పిదంగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఏ శాఖకు కేటాయించారో..? ఇప్పుడు చూద్దాం.

### 2017లోనే మరో శాఖకు బదాలాయింపు చేసిన ప్రభుత్వం

సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య శాసనసభ్యుడిగా ఖమ్మం జిల్లాలోనే పనిచేస్తూ తనకు కేటాయించిన క్యాంఫ్ కార్యాలయంలోనే ఉంటున్నారు. ఈ తరుణంలో తెలంగాణ ప్రభుత్వం 2017 సంవత్సరంలో ఆ ఇంటిని, స్థలాన్ని న్యాయశాఖకు కేటాయించినట్లు సమాచారం. 2014లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత న్యాయశాఖ ఆధ్వర్యంలో న్యాయమూర్తులకు భవన నిర్మాణం కోసం దరఖాస్తు చేసినట్లు సమాచారం. దీంతో స్పందించిన ప్రభుత్వం ఆ స్థలాన్ని న్యాయమూర్తుల క్యాంఫ్ కార్యాలయంగా నిర్మాణం చేయాలని తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అతి త్వరలోనే ఆ స్థలంలో న్యాయమూర్తుల నూతన భవనాన్ని నిర్మాణం చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. అందుకే ఆ శాఖ, రెవెన్యూ శాఖ నుంచి సండ్ర వెంకటవీరయ్యకు నోటీసులు వచ్చినట్లు తెలుస్తోంది.. దీంతో సండ్ర వెంకటవీరయ్య కూడా చేసేది లేక ఖాళీ చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. అయితే అసలు సత్తుపల్లి ఎమ్మెల్యేగా పనిచేస్తూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆయన ఆ ఇంట్లో క్యాంఫ్ కార్యాలయంను కొనసాగిస్తుండగా ఇతరులకు కేటాయించాల్సిన అవసరం ఎందుకు వచ్చింది..సండ్ర వెంకటవీరయ్యను అడిగి ఇతరులకు కేటాయించారా..? అడగకుండానే కేటాయించారా..?

**(అసలు జరిగిందేంటి..?**

**- పార్ట్-3 రేపటి సంచికలో..**

VTV VijayamTV
జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను
వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం.. ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవి , యూట్యూబ్ చానల్ ను ప్రారంభించిన అతి కొద్దిరోజుల్లోనే అత్యతిధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు
ఆసక్తి కలిగిన వారు మీ రిజమ్‌ను hanumananjaiah@gmail.com పంపించగలరు.
విజయం టివి తెలుగు న్యూస్ చానల్





# వైభవంగా నందిని పుట్టిన రోజు వేడుకలు

- కేక్ కట్ చేసి అభినందనలు చెప్పిన సీఎల్పీ నేత భట్టి
- శుభాకాంక్షలు తెలిపిన జిల్లా పార్టీ అధ్యక్షుడు
- మీడియా డెన్ ఆధ్వర్యంలో నందిని పుట్టినరోజు వేడుకలు
- ఊరూరా వేడుకలు

**(ఖమ్మంప్రతినిధి -విజయం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్కకి పుట్టిన రోజు వేడుకలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ అధికారులు,అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కమిటీ అధ్యక్షుడు ఎండీ.జావిద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, పీసీసీ సభ్యులు మాలోతు రాందాసు నాయక్, పుచ్చకాయల



వీరభద్రం, నాగశౌరి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు సౌజన్య, బాలాజీ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్లపల్లి వీరయ్య చౌదరి, వైరా యూత్ కాంగ్రెస్ నాయకులు పమ్మి అశోక్, మాజీ జడ్పీటీసీ బుల్లేట్ బాబు, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

**ఖమ్మం మీడియా డెన్ ఆధ్వర్యంలో**



మల్లు నందిని విక్రమార్క జన్మదిన వేడుకల సందర్భంగా ఖమ్మంలోని ప్రజా భవన్‌లో మీడియా డెన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను జరుపుకున్నారు. అయా జిల్లా స్టాఫర్లు, కెమెరా మెన్లు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమానికి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఆయన సతిమణి కేక్ కట్ చేశారు. భట్టి విక్రమార్క ఆయన సతిమణి నందిని కీ కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికలు, టీవీ చానళ్ళ ఉమ్మడి జిల్లా స్టాప్ రిపోర్టర్లు కెమెరామెన్లు హాజరైయ్యారు.

**నేలకొండపల్లిలో**

మల్లు నందిని విక్రమార్క జన్మదినం సందర్భంగా నేలకొండపల్లి మండల కేంద్రంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ రోగుల పండ్లు,బ్రెడ్స్ పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరిజు,కోరట్లగూడెం యంపిటిసి రేగూరి వాసవి,ఖమ్మం జిల్లా ఓబిసి సెల్ ఉపాధ్యాక్షులు బోయిన వేణు, నేలకొండపల్లి మండల యస్.సి సెల్ అధ్యక్షుడు జెల్లిపల్లి నాగేశ్వరరావు, యస్.సి సెల్ మాజీ అధ్యక్షులు సూరేపల్లి రవి,నేలకొండపల్లి టౌన్ కార్మిక శాఖ అధ్యక్షులు మామిడి క్రిష్ట, రుషికేష్,భూక్యా రవి,నేలకొండపల్లి మండల యువ జన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు,పగిడికత్తుల సుదర్శన్, యాతాకుల శ్రీనాధ్,గట్టీగుండ్ల విజయ్,లంజపల్లి వీరబాబు,పగిడిమర్రి ఆజయ్, పెద్దపాక ముత్తయ్య,కాసాని వెంకటేష్,కట్టెల వంశీ,సోడేపోంగు వెంకన్న,జెల్లీ సతీష్,గట్టీగుండ్ల నాగరాజు,యాతాకుల అఖిల్,బోడ్డు మధు,తదితరులు పాల్గొన్నారు..


**కొత్తగూడెం నియోజకవర్గ**

సుజాత నగర్ మండలం కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క గ జన్మదినం సందర్భంగా సుజాత నగర్ మెయిన్ రోడ్డు నందు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం గ్రామంలోని వృద్దలకు పండ్లు,బ్రెడ్స్ పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో తెలంగాణ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి వీరాపురం రామలక్ష్మణ్ రావు, సుజాత నగర్ మండలం కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ సెల్ చైర్మన్ అజ్మత్ పాషా (అజ్జు), మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు అనిల్, బాదవత్ కోటేష్ నాయక్, పుల్లారావు,జల్లారపు సాయి చందు, ఏసు రత్నం కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**మధిరలో**

మధిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మధిర శాసన సభ్యులు, శాసనసభ పక్ష నేత మల్లు భట్టి విక్రమార్ సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క జన్మదిన వేడుకలను మధిర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రంగా హనుమంతరావు, మధిర నియోజకవర్గ యువ జన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటినవీన్ రెడ్డి, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, మున్సిపాలిటీ కౌన్సిలర్ కోన ధని కుమార్, సైదల్లిపురం సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు, సొసైటీ డైరెక్టర్ పత్తేపరపు సంగయ్య, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు.





విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం అక్షర సమరానికి నాంది
అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు, నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం
ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్, ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం నేలకొండపల్లి, రఘునాధపాలెం, కొణిజర్ల, మధిర, చింతకాని, బోనకల్, ముదిగొండ, ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు,
నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక
ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో
పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు
అసక్తి గల వారు సంప్రదించగలరు.
ఖాళీల వివరాలు
కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట, భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్, దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం, ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు:
కొత్తగూడెం,భద్రాచలం, ఇల్లందు
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.





# 17ఏళ్ళు నిండిన వారికి ఓటు హక్కు అవకాశం

## అందరూ తప్పకుండా తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

**ఖమ్మం, డిసెంబర్ 4:** ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమ అమలును జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఆదివారం క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. కలెక్టర్ నగరంలోని జిల్లా విద్యాధికారి, జిల్లా అటవీ అధికారి కార్యాలయాలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను సందర్శించి, బూత్ స్థాయి అధికారులు చేపడుతున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 18 సం.లు పూర్తయిన ప్రతి ఒక్కరూ ఓటర్‌గా తమ పేరును నమోదు చేసుకొనేలా, 17 సంవత్సరాలు నిండినవారు ముందస్తు నమోదులు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రాల వారిగా అర్హులైన నూతన ఓటర్లను గుర్తించాలని, 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులను, దివ్యాంగులను ట్రాన్స్జెండర్ లను ఓటర్లుగా నమోదు చేయాలని అన్నారు.

1 అక్టోబర్ 2023 నాటికి 18 సంవత్సరాలు నిండే వారు అంటే, ఇంటర్ రెండో సంవత్సరం, ఆపై చదివేవారిని ముందస్తుగా దరఖాస్తును ఇవ్వడం కానీ, ఆన్లైన్ లో నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఫామ్ - 6 ద్వారా నూతన ఓటర్లను నమోదు, ఫామ్ 6(బి), ఫామ్ - 7, ఫామ్ - 8 ద్వారా ఓటర్ల జాబితా వివరాలలో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించడం జరుగుతున్నదని ఆయన వివరించారు. బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి వెళ్లి, సర్వే ద్వారా ఓటర్ నమోదు చేయాలని, అర్హులైన కొత్త ఓటర్ల పేరు వివరాలతో జాబితా తయారుచేసి, వారం దరు నమోదయ్యేలా చూడాలని అన్నారు. చనిపోయిన వారి వివరా లను సేకరించి జాబితా నుండి తొలంగింపుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. బూత్ లెవెల్ అధికారులు, సూపర్వైజర్లు పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులతో వారి వారి పరిధిలో ఎంత మంది ఓటర్లు ఉన్నది, ఎంత మంది క్రొత్త ఓటర్ల నమోదుకు అవకాశం ఉంది, ఎంతమంది మరణించినవారు, వేరే ప్రాంతానికి షిఫ్ట్ అయినవారు ఉన్నది, గరుడ యాప్ ఉపయోగిస్తున్నది అడిగి తెలుసుకున్నారు. ఇతర పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న ఓటర్ల జాబితా ఇవ్వాలన్నారు. ఓటరుగా నమోదు చేయాల్సిన వారి జాబితాను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ గొల్లబజార్ లో ఇంటింటికి వెళ్లి, ఇంట్లో ఎందరు ఉన్నది, 17 సంవత్సరాలు నిండినవారు, కొత్తగా వివాహం అయి వచ్చిన వారు, ఓటు హక్కు ఎందరికి ఉన్నది, లేనివారు నమోదు చేసుకున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. 17 సంవత్సరాలు నిండిన వారి నుండీ ముందస్తు దరఖాస్తులు తీసుకోవాలని ఆయన అన్నారు. అర్హులైన ఒక్కరూ ఓటుహక్కుకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

జిల్లా కలెక్టర్ తనిఖీ సందర్భంగా ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్తా, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ శైలజ, బూత్ స్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.

### దేశంలో ఆర్థిక అసమానతల పెరుగుదలకు

# మోడీ విధానాలే కారణం...

## బి ఐఎఫ్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్ధన్

**(కూసుమంచి -విజయం న్యూస్):** భారత కార్మిక సంఘాల సమాఖ్య( ఐ ఎఫ్ టి యు) ఖమ్మం జిల్లా ఏడవ మహాసభలు కూసుమంచి మండల కేంద్రంలో విజయవంతంగా జరిగాయి. మహాసభకు ముందు మండల కేంద్రంలో భారీ కార్మిక ప్రదర్శన నిర్వహించారు. ఐఎఫ్టీయు జెండాను సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్ధన్ ఎగరవేశారు. ఈ మహాసభకు బి. వీరు అధ్యక్షత వహించారు. కార్మికోద్యమంలో అమరత్వం పొందిన కార్మిక అమర వీరులను




స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.

ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ పాల్గొని మాట్లాడుతూ అతికొద్ది మంది కార్పోరేట్ ల అభివృద్దే దేశ అభివృద్ధిగా చిత్రీకరిస్తూ ప్రజల మధ్య ఆర్థిక అసమానతలు పెరగడానికి మోడీ విధానాలు కారణం అవుతున్నాయని అన్నారు. 72సంవత్సరాల కాలంలో దేశానికి 52లక్షల కోట్ల అప్పు ఉంటే మోడీ ఎడెండ్ల పాలనలో రూ.152లక్షల కోట్ల అప్పు పెరిగిందని,దీని నుండి బయట పడటం కోసం నిత్యవసర ధరల పెంపు,ఇందనం,జీఎస్టీ పేరుతో పన్నుల బారాన్ని మోపి ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. దేశంలో రూ.45 కోట్ల మంది అసంఘటిత రంగంలో కార్మికులు ఉంటే వారి అభివృద్ధిని విస్మరించి, కార్మిక చట్టాలను కాలరసి పెట్టుబడిదారులకు నాలుగు లేబర్ కోడ్ ల పేరుతో తాకట్టు పెట్టి కార్మిక హక్కులను ధ్వంసం చేస్తున్నారని అన్నారు.ఆకలి మంటలతో కరోనా లాక్ డౌన్ కాలంలో కార్మికులు అలమటిస్తూ అవస్థలు పడుతుంటే కార్పోరేట్ లకు రూ.11లక్షల కోట్లు బ్యాంక్ రుణాలు మాఫీ చేశారని విమర్శించారు. ఆకలి మంటల లో దేశం 107వ స్థానంలో ఉందని ఇదే ఆర్థిక అసమానతలకు నిదర్శనమని అన్నారు..ఒకే దేశం,ఒకే మతం,ఒకే పన్ను,ఒకే నేత పేరుతో ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదని,పోరాడి సాధించుకున్న తెలంగాణలో కూడా అమలు కావడం లేదని,26వేలు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేస్తానని కేసిఆర్ చెప్పి నేడు మోసం చేశాడని విమర్శించారు.గ్రామ పంచాయతీ,భవన నిర్మాణ,హమాలీ,ఆటో, మోటార్ రంగ కార్మికుల జీవన స్థితి గతులు దుర్భరంగా ఉండుటకు కేసిఆర్ ప్రభుత్వ విధానాలే కారణం అని అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై కార్మిక వర్గం ఐక్యంగా పోరాటాలు ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ మహాసభలో అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు నాగన్న, సిపిఐ (ఎంబిఎల్) జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, రాష్ట్ర కోశాధికారి గంటా నాగయ్య, రాష్ట్ర నాయకులు ఐ .వెంకన్న, ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు బజ్జూరి వెంకటరామిరెడ్డి, పీవోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జానకి, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే.ఖాసిం,అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ,ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, కంపాటి మధు గోపి రవి కొమ్ము అశోక్ కొరట్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా ఎస్.కె సుహాబాన్. ఖమ్మం జిల్లా కమిటీ కార్యదర్శిగా ఐ.వెంకన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.




## ఉమ్మడి ఖమ్మం జిల్లా జూనియర్ బాల బాలికల రాష్ట్రస్థాయి ఖో ఖోకు ఎంపికైన చేగొమ్మ విద్యార్థులు

**(కూసుమంచి -విజయం న్యూస్):** 41వ ఖోఖో జూనియర్ బాల, బాలికల ఉమ్మడి జిల్లా జట్లను ఆదివారం ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం నందు ఎంపిక చేయడం జరిగింది. ఈ ఎంపికల్లో చేగొమ్మ విద్యార్థులు 1. కుక్క త్రిష 10 వ తరగతి , 2.చేకూరి స్పందన 10వ తరగతి ఖోఖోరాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైయ్యారు. వీరు 9, 10,11 తారీకులు సికింద్రాబాద్ బోయినపల్లి కంటోన్మెంట్ గ్రౌండ్ నందు జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నారు. వీరిని జడ్పీహెచ్ఎస్ చేగొమ్మ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి బివి రామాచారి గారు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

## మహాపడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి

**(ఖమ్మం-విజయం న్యూస):** ఖమ్మం శ్రీ ధర్మ శాస్తా అన్నదాన సేవా సమితి ట్రస్ట్ వారి అధ్వర్యంలో రోటరీ నగర్ అన్నదాన పీఠం నందు ఏర్పాటు చేసిన "మహాపడి పూజ" కార్యక్రమానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరై



ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.అయ్యప్పస్వామి మాలాధారులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారి శరణుఘోషతో ప్రాంగణమంతా మారుమోగింది. అనంతరం ట్రస్ట్ సమితి అధ్వర్యంలో ఎర్పాటు చేసిన తీర్థప్రసాద వితరణతో పాటు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఖమ్మం ఏఎంసీ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.



## ఏన్కూరును కమ్మేసిన పొగ మంచు

**ఏన్కూరు, డిసెంబర్ 4(విజయం న్యూస్):** ఏం కూరను ఆదివారం తెల్లవారుజామున పొగ మంచు కమ్మేసింది. సుమారు రెండు గంటల పాటు పొగ మంచు దట్టంగా అల్లుకుపోవడంతో వాహనదారులు అసౌకర్యానికి గురయ్యారు. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక పోవడంతో లైట్లు వేసుకొని ప్రయాణించారు.





## పేదలను ఆదుకునేందుకే సీఎం రిలీఫ్ ఫండ్

- బాధితుడికి రూ.10లక్షల చెక్కును అందజేసిన సండ్ర

**(తల్లాడ-విజయం న్యూస్):** తల్లాడ మండలం, నూతనకల్ గ్రామానికి చెందిన పోట్రు రామారావు కొంతకాలం క్రితం కరోనా బారిన పడి బ్లాక్ ఫంగస్ రావడంతో హైదరాబాదు నందు చేరగా నాడు హైదరాబాదు నందు వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చొరవతో మెరుగైన వైద్యం అందించగా, వారు కోలుకున్న అనంతరం పరామర్శకు వెళ్లిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వైద్య ఖర్చులకు అయినా బిల్లులను తీసుకొని తమ సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయగా మంజూరు అయిన రూ. 10 లక్షలు రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును స్వయంగా నూతనకల్ గ్రామంలో పోట్రు రామారావుకు వారి ఇంటికి వెళ్లి అందజేశారు. పొట్రు రామారావుకి నాడు వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించడంలో, నేడు వైద్య ఖర్చులను సీఎం ఇప్పించటంలో ఆపదలో ఆపదలో అండగా నిలిచిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కి ఆ కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది.

### అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకున్న

## దేవమానికి ఘన సన్మానం

**అశ్వాపురం, డిసెంబర్ 4,(విజయం న్యూస్):** మాదిగల ఐక్యత ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం హెవీ వాటర్ ప్లాంట్ కాలనీ గేటు నుంచి ఎస్కేటి ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఇటీవల ఢిల్లీలో అంబెద్కర్ జాతీయ అవార్డు అందుకున్న మల్లేలమడుగు ఎస్సీ కాలనీకి చెందిన తాళ్లూరి దేవమణిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జనాభాలో 16%,ఆంధ్ర రాష్ట్ర జనాభాలో 10 శాతం , మాదిగలు ఉన్నారని విద్యా, ఉద్యోగ రంగాలలో వాటా కోసం మాదిగలంతా కలిసి పోరాడాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో ఫోరమ్ గౌరవ అధ్యక్షులు గుర్రం ప్రసాద్, మాజీ ఎంపీపీ ఇసంపల్లి నరసింహారావు, గద్దల నాగేశ్వరరావు డాక్టర్ అర్జున్, ఇసంపల్లి కృష్ణ, గద్దల రామకృష్ణ, ఈసంపల్లి పున్నారావు, మందా హుస్సేన్, ఇసంపల్లి శివకుమార్, ఇసంపల్లి సురేష్, కొమ్ము రాంబాబు, రావులపల్లి నరసింహారావు మందా రాంబాబు, మడిపల్లి రమేష్, రావులపల్లి రాము, గద్దల బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గీతా జయంతి వేడుకలు

- భక్తిశ్రద్ధలతో అవ దూతేంద్ర సరస్వతీ స్వామి జయంతి

**కామేపల్లి నవంబర్ 4 (విజయం న్యూస్):** మండల కేంద్రమైన కామేపల్లి మందిరంలో గీతా జయంతి వేడుకలను ఆదివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. హరే రామ నామాన్ని సంకీర్తన రూపంలో విశ్వాప్తంగా చేసిన మహనీయుడు సంకీర్తనాచార్య శ్రీ అవధూతేంద్ర సరస్వతి స్వామి వారి 108 జయంతి వేడుకలను ఆయన స్మృతి మందిరంలో జరిగాయి. ఈ సందర్భంగా తొలుత పాదపూజ అభిషేకం సీతారామ రాధాకృష్ణ స్వాముల ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ చాలీసా సంకీర్తనను



భజన కార్యక్రమాలు జరిగారు. ఈ కార్యక్రమంలో అవధూతేంద్ర భక్తమండలి అధ్యక్షులు గొట్టు పర్ధీ శివాజీ, నాగభూషణరావు, కేశగాని వెంకటేశ్వర్లు, నాగయ్య ,నరసింహ శర్మ, సాయికుమార్, నాగేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు జర్నలిస్టుల సమస్యలపై సీపీఐ(ఎం) ధర్నా

**(ఖమ్మం-విజయం న్యూస్):** జర్నలిస్టుల సమస్యలపై సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద మంగళవారం ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. పాత్రికేయులు పెద్దసంఖ్యలో తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల



చేశారు. పలు రకాల సమస్యలపై ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావును కలిసి తమ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర నాయకత్వం విన్నవించిందని తెలిపారు. వీటిలోని ప్రధాన సమస్యల్లో జర్నలిస్టుల డిమాండ్లు కీలకమైనవిగా సూచించారని పేర్కొన్నారు. జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్ళు ఇవ్వాలని కోరామని తెలిపారు. ఇంకా వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వాలని, దళిత జర్నలిస్టులకు దళిత బంధు ఇవ్వడంతో పాటు వర్కింగ్ జర్నలిస్టులందరికీ జర్నలిస్టు బంధు మంజూరు చేయాలని, జర్నలిస్టులకు రాయితీతో కూడిన రైల్వే పాస్ పునరుద్ధరించాలని, కేరళ, తమిళనాడు, కర్ణాటక తరహాలో రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, మహిళా జర్నలిస్టులకు రక్షణ, రవాణా సౌకర్యాలు కల్పించాలని, జి.ఓ నంబర్ 239ను సవరించి, ఆర్ఎన్ఐతో నిర్వహిస్తున్న చిన్న పత్రికలనూ ఎంప్యానల్లో చేర్చడంతో పాటు ప్రోత్సాహకాలు, అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని కోరారు. డిజిటల్ మీడియా సమస్యలన్నీ పరిష్కరించాలని, జర్నలిస్టులపై దాడులు అరికట్టాలని, జర్నలిస్టుల కోసం రక్షణచట్టం చేయాలని డిమాండ్ చేశారు. డెస్క్ జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు అవసరమైనప్పుడు విధుల్లోకి తీసుకొని, ఆపై తీసివేస్తే సంబంధిత యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. డెస్క్ జర్నలిస్టులతో రోజుకు ఆరున్నర గంటలకుమించి పని చేయించొద్దని, ఒకవేళ చేయిస్తే ఓవర్ టైం అలవెన్స్ కట్టించాలని విజ్ఞప్తి చేశారు. యాడ్స్, సర్క్యులేషన్ టార్గెట్ పేరుతో విలేకరులపై వేధింపు చర్యలను అరికట్టాలని కోరారు. తదితర సమస్యలపై మంగళవారం నిర్వహించే ధర్నాకు అన్ని జర్నలిస్టు సంఘాల మద్దతు కోరుతున్నట్లు ప్రకటించారు. జర్నలిస్టులు భారీగా తరలివచ్చి 6న జరిగే ధర్నాను విజయవంతం చేయాలని నున్నా కోరారు.

### మెడిసిన్ సీటు సాధించిన వైద్య విద్యార్థినికి

# తోపుడుబండి ఫౌండేషన్ ఆర్థిక చేయూత

**దాతలు సహకారంతోనే ఇన్ని సహాయసహ కారాలు చేయగలుగుతున్న సాధిక్ అలీ**

**అంజలినీ, దాత సాదిక్ అలీనీ సన్మానించిన నగర వాసులు**

**కల్లూరు డిసెంబర్ 04 (విజయం న్యూస్):** ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఎంబిబి ఎస్ సీటు సాధించిన కల్లూరు పట్టణం అంబే ద్కర్ నగర్ కు చెందిన బైర్ల అంజలి విద్యాభి వృద్ధికి దాతల సహకారంతో ఆమె చదువు పూర్తి అయ్యేంతవరకు ఆర్థిక సహాయం అం దిస్తానని తోపుడు బండి ఫౌండేషన్ వ్యవస్థా పకులు సాదిక్ అన్నారు. ఆదివారం అంబేద్క ర్ నగర్లో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ నగర్లో ఉన్న విద్యార్థినీ, విద్యార్థులకు చదువుల నిమిత్తం ఆర్థికంగా ఎవరు ఇబ్బంది పడకూడ దని ఉద్దేశంతో మీకున్న ప్రతిభను దాతల ముందు ఉంచి, వారిని ఒప్పించి మీచదువు పూర్తి అయ్యేంత వరకు నేను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అంజలి వైద్య చదువు పూర్తి అయ్యేంతవరకు





తోపుడు బండి ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు, నాకు ఇంకా చాలా కార్యక్రమాలు చేయాలని ఆలోచన ఉందని,దానికి మీ సహకారాలు నాకు కావాలని కోరారు,అంతే కాకుండా ఈ నగర్ నుండి ఐఏఎస్,ఐపీఎస్ ఏది చదివినా తనవంతు సహాయం సహకారం ఉంటుందని హామీనిచ్చారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దలు,అంబేద్కర్ నగర్ వాసులు సాదిక్ అలీని శాలువాతో సత్కరించి ఆయన పట్ల అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బీరవల్లి రఘు,రై.స.స సభ్యులు లక్కినేని రఘు,మాజీ జెడ్పిటిసి సభ్యులు మేకల కృష్ణ,కాశీమల్ల పురుషోత్తం, నాయకులు ఉబ్బన గోపాలస్వామి, ఉపాధ్యాయులు వరక రామారావు,ముత్తామాల సురేష్, దామాల ప్రసాదరావు,పెరుమల్ల ముత్తయ్య, విశాంత ఉపాధ్యాయులు నాగరాజు, విద్యావంతులు అంబేద్కర్ వాది ఉబ్బన బాబురావు, శ్రీనివా సరావు,దమాల రాజు,తిరుమల డైరీ ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్ రాచప్రోలు రాజశేఖర్, జొన్నలగడ్డ అంజనికుమర్, చింతలపూడి కృష్ణ, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# నందిగామలో మంత్రి పువ్వాడ పర్యటన

- శ్రీ సత్యసత్యమ్మ దేవాలయంలో పూజలు చేసిన మంత్రి
- ఘనంగా స్వాగతం పలికిన జగన్ మోహన్ రావు

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పర్యటించారు. ఇటీవలే తన చిన్న కుమారుడి వివాహ నిశ్చయతాంబుల కార్యక్రమం జరగ్గా, అనంతరం ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. ఆదివారం నందిగామ నియోజకవర్గంలోని అంబారుపేట లోని శ్రీ సత్య సత్యమ్మ అమ్మ వారి దేవస్థానం నందు అమ్మ వారిని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి దంపతులు పువ్వాడ అజయ్





కుమార్-వసంత లక్ష్మీ దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు మంత్రి పువ్వాడ దంపతులకు సాదర స్వాగతం పలికారు. దేవస్థానం వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కలకాలం సుభిక్షంగా ఉండేలా దీవెనలు అందించాలని అమ్మవారిని వారిని వేడుకున్నారు. ఆలయ చైర్మన్ శ్రీనివాస్ రావు, ఈఓ నాగరాజులు మంత్రి దంపతులకు శాలువాలతో సత్కరించారు.



# మెగా హెల్త్ కాంప్‌కి అపూర్వ స్పందన

**కామేపల్లి డిసెంబర్4( విజయం న్యూస్):** ముచ్చర్ల జాస్తిపల్లి ఉన్నత పాఠశాలలో ఆదివారం మెగా హెల్త్ కాంప్ ఇమేజ్ హాస్పిటల్స్ , ముచ్చర్ల జాస్తిపల్లి ఉన్నత పాంశాల ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఆరోగ్య సమస్యలను వైద్యులకు వివరించారు. హృద్యోగ నిపుణులు, ఎముకలు కీళ్లు నిపుణులు, చాతి వ్యాధి నిపుణులు, జనరల్ మెడిసిన్ డాక్టర్స్ రోగులను పరీక్షించి తగు సూచనలు చేశారు. ప్రజలు ఆరోగ్య సమస్యలపై వైద్యుల సలహాలు సూచనలు పాటించాలని సూచించారు. మెగా హెల్త్ కాంప్ కి అపూర్వ స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో స్కాట్ యూనిట్ లో భాగంగా స్కాట్ స్కూల్ కమిషనర్ పెసర ప్రభాకర్ రెడ్డి, స్కాట్ మాస్టర్ రఘు కుమార్, స్కాట్ సభ్యులు సర్పంచ్ ల్యూసి తదితరులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్‌దే మళ్లీ అధికారం

- సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి
- పార్టీ అధిష్టాన నిర్ణయమే శిరోధార్యం
- వైరా మాజీ ఎమ్మెల్యే చంద్రావతి

**ఏన్కూరు, డిసెంబర్ 4(విజయం న్యూస్):** రానున్న ఎన్నికల్లో మళ్ళీ టిఆర్ఎస్ దే అధికారమని వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోతు చంద్రావతి అన్నారు. ఆదివారం ఆమె ఏన్కూరు మండలంలోని భగవాన్ నాయక్ తండా, ఇమాంనగర్ గ్రామాల్లో పర్యటించారు. కార్యకర్తలతో మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ



రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని, ఈ సంక్షేమ పథకాలే టిఆర్ఎస్ ను మళ్ళీ గెలిపిస్తాయని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబీమా, రైతుబంధు, పింఛన్లు, ప్రాజెక్టులు, దళితబంధు తదితర సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

తాను పార్టీకి మొదటి నుంచి కట్టుబడి పనిచేస్తున్నానని, రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయమే తమకు శిరోధార్యమని చంద్రావతి అన్నారు. పార్టీ అభివృద్ధి తన లక్ష్యమని అన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలు గడపగడపకు అందుతున్నాయని ప్రజలు ఆశీస్సులు, అండదండలతో మళ్ళీ టిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందన్నారు. పార్టీ అధిష్టానం తనకు అవకాశం ఇస్తే మళ్లీ పోటీ చేస్తానని డాక్టర్ చంద్రావతి అన్నారు.





# ఖమ్మంలో నామ ఆశీర్వాదాలు- పరామర్శలు

- రాజేశ్వరపురంలో పర్యటన

**ఖమ్మం, డిసెంబర్ 4(విజయంన్యూస్):** టీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు శ్రీ నామ నాగేశ్వరరావు ఆదివారం స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో. కలసి ఖమ్మం నగరంలో విస్తృతంగా పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొని, నూతన జంట లను ఆశీర్వదించారు. పలు కుటుంబాలను పరామర్శించారు. శ్రీనివాస నగర్ లో పాలడుగు పాపారావు - కవిత దంపతుల కుమారుడు అఖిల్ - త్రివేణీ వివాహం సందర్భంగా నూతన దంపతులను నామ ఆశీర్వదించారు. అనంతరం ముస్తఫా నగర్ శ్రీరాం నగర్ 8 వ రోడ్ లో పోటు







బిక్షమయ్య నూతన గృహ ప్రవేశం సందర్భంగా పూజా కార్యక్రమంలో పాల్గొని, బిక్షమయ్య -సావిత్రి దంపతులను, కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు.జయనగర్ కాలనీలో మందాడి వంశీ నూతన గృహాన్ని సందర్శించి, వంశీ దంపతులను, భూమా పుల్లారావు- విజయలక్ష్మి దంపతుల ఇంటికెళ్లి వారి కుమారుడు వంశీ కృష్ణ అనూష్క నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం బ్యాంక్ కాలనీలో ఇటీవల చనిపోయిన ఏపూరి చిన్నరామలింగయ్య కుటుంబ సభ్యులను, అయితం సత్యం కుటుంబ సభ్యులు అయితం వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను, గుండె ఆపరేషన్ చేయించు కున్న పట్టణ కమ్మ సంఘం అధ్యక్షులు వల్లభనేని రామారావుతో పాటు మృతుడు మేకల భాస్కర్ రావు కుటుంబాన్ని నామ పరామర్శించారు. అనంతరం బైపాస్ రోడ్డులో కార్పొరేటర్ చావా నారాయణరావు ఆధ్వ ర్యంలో జరిగిన ఆంజనేయ స్వామి గుడి శంకుస్థాపన కార్యక్రమానికి హాజరై, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వరంగల్ క్రాస్ రోడ్డులోని ఫంక్షన్ హాలులో పార్టీ కూసుమంచి మండల అధ్యక్షులు వేముల వీరయ్య కుమార్తె నిశ్చతార్థ కార్యక్రమాల్లో ఎంపీ నామ పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు,పార్టీ వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, చింతకాని ఎంపీపీ పూర్ణయ్య, కార్పొరేటర్‌లు శ్రావణి సుధాకర్, చిరు మామిళ్ల లక్ష్మి, సరిపూడి గోపి, టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, తదితరులుతో పాటు ఆయా కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

**అభివృద్ధి కార్యక్రమాల్లో నామ**

టీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు శ్రీ నామ నాగేశ్వరరావు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలసి నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం,కూసుమంచి మండలం కేశవాపురం తదితర గ్రామాల్లో పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాజేశ్వరపురం లో దండా కిషన్ రావు - స్వరూపరాణి దంపతుల కుమారుడు దుర్గా చరణ్, హేమంత్ సాయి నూతన దంపతులను ఎంపీ నామ ఆశీర్వదించారు. అనంతరం అదే గ్రామంలో రూ.25 లక్షలతో సొసైటీ ఆఫీసు అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాల్లో ప పాల్గొన్నారు.తర్వాత కేశవాపురంలో బెల్లం కృష్ణమూర్తి - పద్మ దంపతుల పెద్ద కుమారుడు నూతన వరుడు రాజేష్‌ను ఎంపీ నామ ఆశీర్వదించారు. ఈ సాయంత్రం రాజేష్ వివాహం చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమాల్లో డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ నంబూరి శాంత, జెట్పీ ఉపాధ్యక్షురాలు మరి కంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్య క్షులు బ్రహ్మయ్య, రాజేశ్వరపురం సొసైటీ ఛైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి, వైస్ ఛైర్మన్ అడపాల రవీందర్, ఎంపీటీసీ చంద్రమ్మ, సర్పంచ్ దండా పుల్లయ్య, ఏఇవో నిఖిల, సింహాద్రి యాదవ్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ రక్షణకు కరాటే ఎంతో అవసరం

## మానసిక ఎదుగుదలకు కరాటే ఎంతో ఉపయోగపడుతుంది హీరో సుమన్

**(ఖమ్మం -విజయం న్యూస్):** ఖమ్మం నగరంలో కరాటి పోటీలు సందర్భంగా వర్త సంఘం బిల్డింగ్ లో ఆదివారం చీఫ్ గెస్ట్ హీరో సుమన్ పాల్గొని మాట్లాడారు. ఆత్మ రక్షణకు, శరీర దృఢత్వనికి కరాటి అనే విద్యా బాగా ఉపయోగ పడుతుందని, మానసిక ఎదుగుదలకు మరియు ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న దాడులకు వారిని వారు







రక్షించుకోవడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. చిన్ననాటి నుండి కరాటేని అలవర్చుకుంటే వారి జీవనశలిని సులువుగా మార్చుకోవచ్చని సూచించారు. ఉమ్మడి రాష్ట్రాల నుండి (ఎంపీ-టీఎస్) విద్యార్థులు పాల్గొన్నారు. ఎల్లో బెల్ట్ నుండి బ్లాక్ బెల్ట్ వరకు వాటితో పాటు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఖమ్మం నుండి సుమారు 10 స్కూల్ వరకు పిల్లలు పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం వచ్చిన అతిథులను శాలువలతో, మేమెంటుతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో త్రీ టౌన్ సీఐ సర్వయ్య గౌడ్, కొత్తగూడెం సీఐ స్వామి, మాస్టర్లు జిల్లాల శ్రీనివాసరావు, చిన్న, ఉపేందర్, సహాదేవ్, సైదులు తదితరులు పాల్గొన్నారు .



## రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీలకు ఎంపికైన మాంటిస్సోరి, శ్రీ సత్య భాస్కర విద్యార్థులు


**మణుగూరు డిసెంబర్ 4 (విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయిలో జరిగిన కళా ఉత్సవ్ పోటీలలో మణుగూరు మాంటిస్సోరి, శ్రీ సత్య భాస్కర విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచినారు. నవంబర్ 29, 30వ తేదీలలో జరిగిన కళా ఉత్సవ్ పోటీలలో జానపద నృత్య ప్రదర్శన, శాస్త్రీయ సంగీత వాయిద్య ప్రదర్శనలో పాఠశాలకు చెందిన ఎం. సతీష్, ఐ. అభినవ్ సంగీత్ అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో బహుమతులు సాధించి జిల్లాస్థాయిలో పాఠశాల కీర్తి పతాకాన్ని ఎగరవేయడమే కాకుండా, డిసెంబర్ 7వ తారీఖున హైదరాబాదులో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎన్నికైనారు. బహుమతులు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్, చైర్మన్ జోస్ నెడుంతుండం, పాఠశాల డైరెక్టర్ ముల్లంగి శివారెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఐజక్ థామస్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పిల్లలు చదువుతోపాటు అన్ని రంగాలలో కూడా రాణించాలని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఇది ఎంతో ముఖ్యమని సూచించారు. భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు, క్రీడారంగం, సాంస్కృతిక రంగాలలో చక్కగా రాణించి పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు చూపిన ప్రతిభను ఎంతగానో కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, ఇతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హతులైన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి : జిల్లా కలెక్టర్

**ఇచ్చోడ డిసెంబర్ 04 (విజయం న్యూస్):** 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి యువతి, యువకులందరూ ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. జడ్పీఎస్ఎస్ పాఠశాలలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రం వారిగా అర్హులైన నూతన ఓటర్లను గుర్తించాలని, 18 సంవత్సలు నిండిన యువతి, యువకులను ఓటర్లుగా నమోదుచేయాలని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమం ద్వారా ఓటర్లకు వారి వివరాలలో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించడం జరుగుతుందని, బిఎల్ఓ లు ఇంటింటి సర్వే ద్వారా ఓటర్లను చైతన్యవంతులను చేయాలని, చనిపోయిన వారి వివరాలను జాబితా నుండి తొలంగించాలని తెలిపారు. మండలంలో రెండు రోజుల్లో 100% ఓటర్ నమోదు పక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితాలో పేర్ల తొలగింపు ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు జరగాలని, పోలింగ్ స్టేషన్ పరిధిలో వచ్చిన. ఫారం 7 దరఖాస్తులను పరిశీలించి సదరు ఓటర్లు శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారా లేదా అనే అంశాలను క్షుణ్ణంగా విచారించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఈఆర్ఓ తాసిల్దార్ మోహన్ సింగ్. డిప్యూటీ తహసిల్దార్ రామారావు స్థానిక సర్పంచ్ సునీత చౌహాన్, ఉప సర్పంచ్ లోక శిరీష్ రెడ్డి, నాయకులు దేవానంద్, వీఆర్ఏ గంగయ్య, పోలింగ్ బూత్ లెవల్ అధికారులు అనసూయ తదితరులు పాల్గొన్నారు.





# ప్రజలందరు బాగుండాలని పూజలుచేసిన మంత్రి

- పలు శుభకార్యాలకు హాజరైన మంత్రి పువ్వాడ.
- కాబోయే నూతన వధూవరుల ఆశీర్వదించిన మంత్రి దంపతులు.

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్):** ఖమ్మం నగరంలో జరిగిన పలు శుభకార్యాలకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఖమ్మంలోని ఫంక్షన్ హాల్ నందు మాదినేని నర్సింహరావు కుమార్తె వరుణ్య-రాము ల నిశ్చయ తాంబూలనికి హాజరై కాబోయే నూతన వధూవరుల ఆశీర్వదించారు. ఖమ్మం గోపాలపురం నందు బండారుపల్లి వెంకటేశ్వర్లు కుమార్తె విద్య- గోపి ల నిశ్చయ తాంబూలనికి హాజరై కాబోయే నూతన వధూవరుల ఆశీర్వదించారు. ఖమ్మం దొరేపల్లి ఫంక్షన్ హాల్ నందు నూతలపాటి సుధాకర్ రావు కుమార్తె ప్రత్యూష-హర్ష వర్ధన్ ల నిశ్చయ తాంబూలనికి హాజరై కాబోయే నూతన వధూవరుల ఆశీర్వదించారు. గోపాల్ పురం లోని మామిడి తోటలో గొల్లపూడి రాంప్రసాద్ కుటుంబం చేపట్టిన ఉప్పలమ్మ కార్యక్రమానికి హాజరై అమ్మవారికి కొబ్బరికాయ కొట్టి మొక్కుకున్నారు. అలాగే ఖమ్మం నగరం 10వ డివిజన్ నందు శ్రీ ఆంజేయస్వామి విగ్రహ శంకుస్థాపన కు ముఖ్య అతిథిగా హాజరై రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విగ్రహ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందర్ని దేవదేవుళ్లు చల్లగా చూడాలని, పాడి పంటలు మంచిగా ఉండాలని, ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించాలని కోరారు.

ఆ దేవదేవుళ్ల దయతో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరాన్ని, ఖమ్మం జిల్లాను అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నం చేస్తున్నానని అన్నారు. ప్రజలందరు సహాకరించాలని కోరారు. ఇప్పటికే సీఎం కేసీఆర్ ఖమ్మం నగరంలో జరిగే అభివద్ధి పై ప్రశంసలు కురిపించిన సంగతి మనందరికి తెలిసిందేనని, ఆయన ఆశీర్వాదంతో సుందరనగరంగా వీరాజిల్లు తుండటం సంతోషంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పూనకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరైయ్యారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన వెన్న అశోక్ కుమార్

**అశ్వాపురం, డిసెంబర్ 4, (విజయం న్యూస్):** మండలంలోని మల్లెల మడుగు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోరుముచ్చు భాస్కర్ -సరోజ దంపతుల కుమార్తె సౌజన్య పెళ్లి వేడుకలో పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించిన పినపాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్సి సెల్ ప్రధానకార్యదర్శి వల్లెపోగు రాము, మల్లెలమడుగు వార్డు మెంబర్ దాసరి దాసు, పూర్ణ, మండలం యువజన విభాగం ఉపాధ్యక్షులు గుగులోత్ రవి, చింతిర్యాల కాలనీ యువజన విభాగం అధ్యక్షులు కళ్యాణ్, ఉపాధ్యక్షులు చిన వెంకటేశ్వర్లు, ఎస్సి సెల్




ఉపాధ్యక్షులు దామెర్ల రాజేష్, ఎస్సి సెల్ సంయుక్త కార్యదర్శి దామర్ల నాగరాజు, మల్లె శంకర్, శ్రీకాంత్, పృధ్విరాజు, సాయి పాల్గొన్నారు.

# కన్నుల పండుగల అయ్యప్ప మహా పడిపూజ

**శరణుఘోషతో మార్మోగిన వెంకటియ తండా గ్రామం**

**పాల్గొన్న ఐటి కమిషనర్ జీవన్ లాల్**

**ఘనంగా స్వాగతం పలికిన అభిమానులు, అయ్యప్ప స్వాములు**

**కారేపల్లి డిసెంబర్4 (విజయం న్యూస్):** అయ్యప్ప మాలధారుల మహా పడిపూజ కార్యక్రమం శనివారం రాత్రి అంగరంగ వైభవంగా సింగరేణి మండల పరిధిలోని వెంకటియా తండా గ్రామంలో నిర్వహించారు. బ్రహ్మశ్రీ లక్ష్మీ ప్రసన్న స్వామి, పీఠం గురు స్వాములు ఆధ్వర్యంలో వెంకటియా తండా సెంటర్లో మహా పడిపూజ, హెూమగుండం ఏర్పాటు చేశారు. మహా పడిపూజ కార్యక్రమానికి వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ కుమారుడు తెలంగాణ రాష్ట్ర ఆదాయపన్ను శాఖ



అధికారి లావుడియా జీవన్ లాల్ హాజరై పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు కారేపల్లి చేరుకున్న జీవన్ లాల్ ని అభిమానులు బాణాసంచా పేలుస్తూ పూలు చల్లుతూ కారేపల్లి లో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అక్కడ నుండే వెంకటియ తండా మహా పూజ కార్యక్రమానికి చేరుకున్న జీవన్లాల్ కు పీఠం గురు



స్వాములు కన్నెస్వాముల ఆధ్వర్యంలో పూలు చల్లుతూ నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గణేషన్ గురుస్వామి పాడిన అయ్యప్ప భక్తి పాటలు భక్తులను, అయ్యప్పను ఉర్రూతలూగించాయి. మహా పడిపూజ జరుగుతున్నంత సేపు అయ్యప్పలు ఒళ్ళు మరిచి ఆడుతూ పాడుతూ ఉత్సాహంగా అయ్యప్ప నామస్మరణ చేశారు. అనంతరం అయ్యప్పలు అగ్నిగుండంలో నడిచి పడిపూజలో పాల్గొన్నారు. కార్యక్రమం మధ్యలో గణేషన్ గురుస్వామి పాటలకు అనుగుణంగా ఎగరేసిన హాట్ ఎయిర్ బెలూన్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పడిపూజ అనంతరం స్వాములకు భక్తులకు అల్పాహారాన్ని అందజేశారు. కాగా జీవన్ లాల్ రాకను తెలుసుకున్న టిఆర్ఎస్ కార్యకర్తలు, మండల ప్రజా ప్రతినిధులు, గిరిజనులు, అభిమానులు భారీగా పడిపూజ వద్దకు చేరుకొని జీవన్ లాల్ కు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమం విరామ సమయంలో జీవన్ లాలతో ఫోటోలు దిగేందుకు స్వాములు భక్తులు ఉత్సాహం చూపారు. పూజలో పాల్గొని వెళ్తున్న జీవన్ లాల్ గణేష్ గురు స్వామి వద్దకు వెళ్లి పాడుతున్న పాటలకు అనుగుణంగా నృత్యం చేస్తూ అయ్యప్పలను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, జీవన్ లాల్ అభిమానులు, మండల వ్యాప్తంగా ఉన్న స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పొంగులేటి పర్యటన

- పలు ప్రారంభోత్సవాలకు హాజరు
- వివాహా వేడుకల్లో నూతన దంపతులకు ఆశీర్వాదం
- ఖమ్మం, పాలేరు,మధిర, సత్తుపల్లి నియోజకవర్గాల్లో పర్యటన

**(ఖమ్మం ప్రతినిధి-విజయంన్యూస్):** ఖమ్మం: తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం, పాలేరు, మధిర, సత్తుపల్లి నియోజకవర్గాల్లో పర్యటించారు. ఖమ్మం నగరంలోని పోలీస్ హౌసింగ్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐవా వాటర్ టెక్నాలజీస్ ప్రారంభోత్సవ





వేడుకలో పాల్గొని రిబ్బన్ కట్ చేశారు. ఎస్ఆర్ గార్డెన్స్ రోడ్డులోని రెడ్ హిల్స్లో జరిగిన ఇంజం పిచ్చయ్య కుమార్తె నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొని పట్టువస్త్రాలను కానుకగా సమర్పించారు. పోలీస్ కళ్యాణ మండపంలో జరిగిన వివాహా వేడుకలో, బోనకల్ రోడ్డులోని శ్రీరాంనగర్లో జరిగిన పోడు బిక్షమయ్య నూతన గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహా మహోత్సవంలో పొంగులేటి పాల్గొన్నారు. అదేవిధంగా బోనకల్ మండలంలోని బోనకల్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్.ఆర్. ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్నారు. జానకీపురంలో జరిగిన గంగధరి కృష్ణయ్య కుమార్తె ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారిని దీవించారు. బోనకల్ గ్రామంలో గుదిమళ్ల శంకరయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా రాపల్లి గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆర్థికసాయాలను కూడా అందజేశారు. అదేవిధంగా



తల్లాడ మండలంలోని పాతపినపాక, కుర్నవల్లి గ్రామాల్లో జరిగిన వివాహా వేడుకల్లో, కల్లూరు మండలం చిన్నకోరుకొండి, కల్లూరు గ్రామాల్లో, సత్తుపల్లి ఎం.ఆర్. గార్డెన్స్లో, కూసుమంచి మండలం కేశవాపురం గ్రామంలోని స్టార్ గార్డెన్స్లో జరిగిన వివాహా వేడుకల్లో పొంగులేటి పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు.

ఈ పర్యటనలో పొంగులేటి వెంట తెరాస రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, డాక్టర్ మట్టా దయానంద్, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, బొమ్మెర రామ్మూర్తి, డాక్టర్ కోటా రాంబాబు, అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, కార్పొరేటర్లు దొడ్డా నగేష్, మలీదు జగన్, కొప్పెర ఉపేందర్, మైనారిటీ నాయకులు షేక్ ఇమామ్ భాయ్, భీమనాథుల అశోక్ రెడ్డి, మియాభాయ్, చింతమల్ల గురుమూర్తి, తోట ప్రసాద్, పీఎస్ఆర్ యూత్ రాధాకృష్ణ, కాంపాటి రమేష్, మొగిలిచర్ల సైదులు, అల్లీపురం నాగేశ్వరరావు, పండిట్, తంబి, శేఖర్, ఆది, చల్లా రామకృష్ణరెడ్డి, మందడపు నాగేశ్వరరావు, అజ్మీరా అశోక్ నాయక్, మద్దికిశోర్ రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, యువనేత గోపి, మెండె వెంకటేష్ యాదవ్, రుద్రాక్షల చారి, సుదగాని ఉపేందర్, గునికంటి రమేష్, నారపొగు వెంకటేశ్వర్లు, బోనకల్ మండల నాయకులు ఉమ్మినేని కృష్ణ, సైదానాయక్, కొమ్మినేని ఉపేందర్, మందడపు తిరుమలరావు, తొండపు వేణు, చిలక వెంకటేశ్వర్లు, జక్రిపోతుల రవీందర్, గాదె నవరోత్తమ రెడ్డి, బండి వెంకటేశ్వర్లు, బోయినపల్లి మురళి, భాగం నాగేశ్వరరావు, తోటకూర వెంకటేశ్వరరరావు, కోయినేని ప్రదీప్, బీరెల్లి కృష్ణ, సాధినేని రాంబాబు, కన్నెటి సురేష్, రేగళ్ల వీరయ్య, ఎస్.కె. జానీ, తిరుపతిరావు,





వీరబాబు, గంగదేవుల రామకృష్ణ, తోట ప్రసాద్, బెజవాడ వెంకటేశ్వరరావు, ఏడుకొండలు, కొరివి సురేష్, శ్రీహరి, దారగాని నాగేశ్వరరావు, తోటకూర అనంతరాములు, చంద్ర కృష్ణ, రాములు, శేషు, చింతపట్ల నరేష్, ముత్తారపు వెంకటి, మామిళ్ల కోటేశ్వరరావు, దాసరి గణేష్, మామిళ్ల కృష్ణయ్య, గొడుగు కృష్ణ, గుడిద వీరబాబు, చిట్టిమోతు శ్రీను, బక్క కిరణ్, తల్లాడ మండల నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, తుమూ వెంకటనారాయణ, అయిలూరి వెంకటకోటారెడ్డి (బాబు గారు), అయిలూరి రాజశేఖర్ రెడ్డి, అన్నెం వెంకటేశ్వరరెడ్డి, పోతురాజు కోటయ్య, శీలం శ్రీనివాసరెడ్డి, తేజిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పగడాల లక్ష్మారెడ్డి, గంటాల వెంకటాచారి, బాలాజీ నాయక్, శీలం కృష్ణారెడ్డి, బాణోతు నరసింహారావు, తోటగిరి శేషగిరిరావు, కల్లూరు మండల నాయకులు యాసా వెంకటేశ్వరరావు, కాటేపల్లి కిరణ్, కస్తాల నరేందర్, కొంగర రామకృష్ణ, ఇంటి శివకృష్ణ, నోటి కృష్ణారెడ్డి, చందునాయక్, సర్పంచ్ గుగులోత్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

### విరాళాలను అందజేసిన పొంగులేటి

ఖమ్మం: తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలోని పలు దేవాలయాలకు, చర్చిలకు ఆయన క్యాంపు కార్యాలయంలో ఆదివారం విరాళాలను అందజేశారు. కారేపల్లి మండలంలోని పొలంపల్లి తండాలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయానికి రూ. 25వేలు, కొణిజర్ల మండలంలోని పెద్దగోపతి చర్చి నిర్మాణం కోసం రూ. 25వేలను అందజేశారు. నేలకొండపల్లి మండలం బుద్దారం గ్రామానికి చెందిన కోలాట బృందాలకు రూ. 20వేలు, ఖమ్మం నగరంలోని కేసీఆర్ టవర్స్ కు చెందిన సాయిరీనాకు, రమణగుట్టకు చెందిన రాచమంటి సాయి కు ఉన్నత చదువుల కోసం రూ. 20వేలను ఆర్థికసాయంగా అందజేశారు.

# ఊసరవెల్లులకు ఏం తెలుసు.. కమ్యూనిస్టుల ఘనత

- ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలది పదవుల ఆరాటం
- పోలీసులను అడ్డుపెట్టుకొని శింఖండి రాజకీయాలు
- మీడియా సమావేశంలో సి.పి.ఐ జిల్లాకార్యదర్శి పోటు ప్రసాద్

**ఖమ్మం డిసెంబర్ 4:** ఏ ఎండకు ఆగొడుగు అన్న సమేతలా ఎవరు అధికారంలో ఉంటే వారిపంచన చేరి అడుగులకు మడుగులొత్తే ఊసరవెల్లులకు కమ్యూనిస్టుల ఘనత ఏమితెలుస్తుందని సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటుప్రసాద్ ప్రశ్నించారు. పదవుల కోసమే రాజకీయాలు చేస్తున్నవారికి పచ్చకామెర్లవారికి అంతాపచ్చగాకనపడినట్లు అందరికీఅదే భావనను అంట కడుతున్నారని ప్రసాద్ తెలిపారు. ఆదివారం సి.పి.ఐ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పోటుప్రసాద్ మాట్లాడుతూ ఖమ్మం రూరల్ మండలంలో పోలీసులను అడ్డుపెట్టుకొని రెండేళ్ళుగా శిఖండి రాజకీయాలు చేస్తున్నారని అక్రమ కేసులు బనాయిస్తూ సి.పి.ఐని దెబ్బతీయాలని చూస్తున్నారని కమ్యూనిస్టులకు కేసులు కొత్తమేకాదన్నారు. ఎమ్మెల్సీ తాతా మధు తెలంగాణ ఉద్యమం జరుగుతున్నప్పుడు ఎక్కడున్నాడో జిల్లా ప్రజలందరికీ తెలుసునని, కాని సి.పి.ఐ రాష్ట్రకార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆమరణ నిరాహారదీక్ష చేసి చావు అంచునకు వెళ్ళిన సంగతి, జైళ్ళకెళ్ళిన సంగతి, పాదయాత్ర చేసిన సంగతి అందరికీ తెలుసున్నారు. 35 ఏళ్ళ క్రితమే సి.పి.ఐ పక్షాణ సింగిల్గా కొత్తగూడెం నుంచి పోటీచేసి ఎం.పి.పిగా , ఎం.ఎల్.ఎగా ఎన్నికయ్యారని ఆవిషయం తెలుసుకుంటే మంచిదన్నారు. రూరల్మండల టి.ఆర్.ఎస్. అధ్యక్షులు బెల్లంవేణు ఎం.ఎల్.సి. తాతా మధు తెలంగాణ ఉద్యమం అప్పుడు ఎక్కడున్నారని ఆత్మ విమర్శ చేసుకుంటే మంచిదన్నారు. బెల్లంవేణు ఎవరు అధికారంలో ఉంటే వారికి తాబేదారులుగా మారి అడుగులకు మడుగులొత్తుతున్న విషయం పాలేరు నియోజకవర్గ ప్రజలకు తెలుసునన్నారు.

### స్వార్థ ప్రయోజనాల కోసం చిచ్చుపెడుతున్న తాతా మధు

అదృష్టం కొద్దో, అవకాశం కొద్దో, అవసరం కొద్దో పదవీ యోగం పొందిన తాతామధు టి.ఆర్.పార్టీలో అంతర్గతంగా చిచ్చుపెడుతున్నాడని బీజేపీ ని



ఎదుర్కొనే క్రమంలో ఉమ్మడి రాజకీయ ప్రయోజనాలను దెబ్బతీస్తున్నాడని తాతామధు కుట్రకోణాన్ని జిల్లా ప్రజలు తెలుసుకోవాలని ప్రసాద్ కోరారు. పాలేరులో అటు తుమ్మల నాగేశ్వరరావుకు - కందాళ్ళ ఉపేందర్రెడ్డి మధ్య చిచ్చుపెట్టి తాను పాలేరు నుంచి పోటీచేసే ప్రయత్నం చేస్తున్నాడని ఈ క్రమంలోనే సి.పి.ఐ, టి.ఆర్.ఎస్.ల మధ్య ఘర్షణలు సృష్టిస్తున్నాడన్నారు. వామపక్షాలు, ప్రజా రాజ్యం అంటూ తిరిగి ఇప్పుడు టి.ఆర్.ఎస్. అధికారంలోకి రాగానే ఆ పార్టీలోచేరాడని తెలంగాణ ఉద్యమ సమయంలో తాతా మధు ఎటువంటి ప్రకటనలు ఇచ్చాడో తెలంగాణ ప్రజలందరికీ తెలుసునన్నారు. సి.పి.ఐ నేతలకు ఫోన్లు చేసి రాజీ అంటూనే మరోపక్క పోలీసు అధికారుల పై ఒత్తిడి తెచ్చి ఎఫ్.ఐ.ఆర్ను మార్చి కేసులు పెట్టిస్తున్నాడని ఇందుకు ఎం.ఎల్.ఎ. ఉపేందర్రెడ్డి, ఎం.ఎల్.సి. తాతా మధు తగిన మూల్యం చెల్లించక తప్పదని పోటు ప్రసాద్ హెచ్చరించారు.

### టి.ఆర్.ఎస్. నేతల ద్వంద వైఖరి

టి.ఆర్.ఎస్.నేతలు తాతా మధు, కందాల ఉపేందర్రెడ్డి ద్వంద వైకరి అవలంభిస్తున్నారని సి.పి.ఐ నాయకులకు ఫోనుచేసి కూర్చోని మాట్లాడు కుందామంటూనే మరోపక్క అధికారులపై ఒత్తిడి తెచ్చి రాత్రికిరాత్రే హత్యాయత్నం కేసులు పెట్టిస్తున్నారని ప్రసాద్ తెలిపారు. కందాల ఉపేందర్రెడ్డి ధన రాజకీయాలు కమ్యూనిస్టుల ముందు చెల్లవని, నీచాటుమాటు రాజకీయాలకు మేము భయపడబోమని ప్రసాద్ తెలిపారు. సి.పి.ఐ నేత కమలాకర్పై దాడి వార్త తెలుసుకొని పరామర్శించిన ఎం.ఎల్.ఎ తిరిగి కమలాకర్పైనే హత్యాయత్నం కేసు ఎలా నమోదు చేయించారని పోటు ప్రసాద్ ప్రశ్నించారు. డబ్బుతో అన్ని కొనగలమని, సాధించగలమని అనుకుంటే అవివేకమేనని, గతంలో కమ్యూనిస్టులతో పెట్టుకున్న నాయకుల సంగతేమిటో అడిగి తెలుసుకోమని ప్రసాద్ సూచించారు. స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను, లౌకిక శక్తుల ఐక్యతను దెబ్బతీస్తున్న తాతా మధు, ఉపేందర్రెడ్డికి వ్యతిరేకంగా ప్రగతి భవన్ ముందు ఆందోళన చేస్తామని ప్రసాద్ హెచ్చరించారు.

### పోలీసులపై ప్రైవేట్ కేసు

పోలీసు అధికారుల ఒత్తిళ్ల తలొగ్గి ఇష్టాను సారంగావ్యవహరిస్తున్నారని పోలీసుల వైకరిపై అవసరమైతే న్యాయస్తాన్ని ఆశ్రయిస్తామని ప్రసాద్ తెలిపారు. కామంచికల్లో మాపార్టీ నాయకుడు కమలాకర్పైన దాడి చేస్తే ఇరు వర్గాలపైన కేసులు నమోదు చేశారని కాని ఎఫ్.ఐ.ఆర్ చేసిన 24 గంటల తర్వాత సెక్షన్లు ఎందుకు మార్చాని పోటు ప్రసాద్ పోలీసు అధికారులను ప్రశ్నించారు. స్థానిక సి.ఐ, టి.ఆర్.ఎస్.నేతల అడుగులకు మడుగులొత్తుతుంటే పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నవారు చెబితే ఏమైనా చేస్తారా దీనిపైన పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని అవసరమైతే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని ప్రసాద్ హెచ్చరించారు.

మీడియా సమావేశంలో సి.పి.ఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితిసభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గసభ్యులు ఏపూరి రవీంద్రబాబు పాల్గొన్నారు.